షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 23 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



- ఇక గవర్నర్ ఆమోదమే తరువాయి
- ఆర్వోఆర్ -2024 బిల్లుకు ఉభయ సభలు ఆమోదం
- గవర్నర్ ఆమోదం తెలిపితే బిల్లుకు చట్టరూపం
- సభ్యుల సూచనలను చట్టంలో చేర్చుతామన్న రెవెన్యూ మంత్రి
- ఈ ఏడాది జనవరి 9న ఐదుగురు సభ్యులతో కూడిన ధరణి కమిటీ పలు క్షేత్రస్థాయి అధ్యయనాలు చేసింది.

## అడుగు దూరంలో భూ భారతి బిల్లు

హైదరాబాద్

సాగు భూముల రిజిస్ట్రేషన్లు - మ్యుటేషన్ల పోర్టల్ ధరణి స్థానంలో ఇక నుంచి భూభారతి రానుంది. ఇందుకు సంబంధించిన ఆర్వోఆర్-2024 బిల్లు త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. ఈ బిల్లుకు శుక్రవారమే శాసనసభ ఆమోదం తెలపగా, శనివారం శాసనమండలిలో చర్చించిన అనంతరం ఛైర్మన్? గుత్తా సుఖేందర్ రెడ్డి ఆమోదముద్ర వేశారు. దీంతో అది గవర్నర్ ఆమోదం కోసం వెళ్లనుంది. ఆయన ఆమోదముద్ర వేయగానే చట్టం అమల్లోకి వస్తుందని రెవెన్యూ వర్గాలు తెలిపాయి. శాసనసభ ఎన్నికలకు ముందు, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. దాని స్థానంలో కొత్త పోర్టల్‌ను తీసుకొస్తామని చెప్పి భూభారతి పోర్టల్ ఏర్పాటు ప్రక్రియలను పూర్తి చేసింది. ఈ ఏడాది జనవరి 9న ఐదుగురు సభ్యులతో కూడిన ధరణి కమిటీ పలు క్షేత్రస్థాయి అధ్యయనాలు చేసింది. అలాగే వివిధ శాఖలతో సమీక్షల అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. అనంతరం ప్రభుత్వం నియమించిన నిపుణుల బృందం 18 రాష్ట్రాలకు వెళ్లి అక్కడి ఆర్వోఆర్ చట్టాలను అధ్యయనం చేసింది. ఈ క్రమంలో ఆర్వోఆర్ -2020 చట్టాన్ని రూపొందించిన నిపుణులతో వారు సమావేశం అయ్యారు ఈ క్రమంలో నిపుణుల కమిటీ రాష్ట్రంలోని రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలకు చరమగీతం పాడేందుకు అవసరమైన అన్ని రకాల - మిగతా3లో



## ఈసీ కొత్త రూల్స్!

- ఇకపై పోలింగ్ సీసీటీవీ ఫుటేజ్ చెక్ చేసేందుకు నో ఛాన్స్
- సీసీ కెమెరాల వీడియోలు, వెబ్‌కాస్టింగ్ బహిరంగపరచకుండా చర్యలు
- అభ్యర్థులపై వీడియో రికార్డింగుల వెల్లడీ నిషేధం
- నిబంధనల్లో ఈసీ మార్పులు

## కారు స్టీరింగ్ ఎవరికి?

- పవర్ స్టీరింగ్ చేజారినప్పటి నుంచి కారు పార్టీకి ఎడ తెగని కష్టాలు
- అసలే వలసలతో గులాబీ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది
- ఇంత జరుగుతున్నా గులాబీ బాస్ కేసీఆర్ సైలెంట్‌గా ఉన్నారు
- ఇటువంటి సమయంలో బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తప్పేలా లేదు
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరెస్ట్ ఖాయమనే వార్త పొలిటికల్ సర్కిళ్లలో చక్కర్లు కొడుతోంది
- ఇదే నిజమైతే.. కారు స్టీరింగ్ ఎవరికి అప్పగిస్తారంటూ చర్చ మొదలైంది

BHARAT RASHTRA SAMITHI
భారత రాష్ట్ర సమితి

హైదరాబాద్

అధికారంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నప్పుడు వేయి ఏనుగుల బలంతో కనిపించేది. కానీ పవర్ స్టీరింగ్ చేజారినప్పటి నుంచి కారు పార్టీకి ఎడ తెగని కష్టాలు మొదలయ్యాయి. అసలే వలసలతో గులాబీ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఇంత జరుగుతున్నా గులాబీ బాస్ కేసీఆర్ సైలెంట్‌గా ఉన్నారు. ఇటువంటి సమయంలో బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తప్పేలా లేదు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరెస్ట్ ఖాయమనే వార్త పొలిటికల్ సర్కిళ్లలో చక్కర్లు కొడుతోంది. ఇదే నిజమైతే.. కారు స్టీరింగ్ ఎవరికి అప్పగిస్తారంటూ చర్చ మొదలైంది. ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు - మిగతా3లో



### అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా

## సీఎం వ్యాఖ్యలు

- అల్లు అర్జున్ ఎపిసోడ్..
- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగబట్టినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు
- సమస్య ముగిసిన తర్వాత అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడితో ప్రశ్న అడిగించుకుని సినిమా లెవల్లో కథ అల్లి మళ్లీ సమస్యను సృష్టించడం సిగ్గు చేటు

హైదరాబాద్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బాసటగా నిలిచారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో మాట్లాడిన వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగబట్టినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సంధ్యా - మిగతా3లో



## మార్మోగిన అయ్యప్ప నామం

- అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు 'తంకా అంకి'
- మండల పూజకు ముందు జరిగే యాత్ర విశేషాలివే!
- 'బుధవారం నాటికి అయ్యప్ప సన్నిధానానికి చేరిక'
- డిసెంబరు 25నాటికి అయ్యప్ప సన్నిధానానికి చేరిక

## అల్లుఅర్జున్ ఇంటిపై రాళ్ల దాడి



- తీవ్ర ఉద్రిక్తత - భారీగా పోలీసుల మోహరింపు
- అల్లు అర్జున్ ఇంటిపై రాళ్లు విసిరిన ఓయూ జేఏసీ నాయకులు
- హైదరాబాద్ అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్

ఓయూ జేఏసీ విద్యార్థి సంఘాల ఆందోళనతో జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. రేవతి మరణానికి అల్లు అర్జునే కారణమంటూ - మిగతా3లో

## అల్లు అర్జున్ వెంటనే సీఎంకు క్షమాపణ చెప్పాలి

- అల్లు అర్జున్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- అల్లు అర్జున్ వెంటనే సీఎంకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- అల్లు అర్జున్ అన్నమాటలు వెనక్కి తీసుకోవాలి
- అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టవలసిన అవసరం ఏమొచ్చింది
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని స్పష్టీకరణ



షణ్ముఖ వెలుగు


ePaper
www.shanmukhavelugu.com

2 సోమవారం 23 డిసెంబర్ 2024

## మన ఊరు - మన కాంగ్రెస్ లో

# భాగంగా సిసి రోడ్లకు శంకుస్థాపన







**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబరు 22:** హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో నూతనంగా మంజూరు అయిన 25 లక్షల విలువగల సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామస్థులతో కలిసి పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఇచ్చిన మాట ప్రకారం గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని తెలియజేశారు హుజురాబాద్ నియోజకవర్గం లోని పలు గ్రామాలలో పలువురు ఆత్మీయ కుటుంబ సభ్యుల వివాహ మరియు మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి భగత్ సింగ్ నగర్ వాసుల వినతి....



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 22:** చింతల్ డివిజన్ 128 భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ను కలిసి కాలనీ లోని ధోబి ఘాట్ సమీపంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ కాలనీ వాసుల వినతి పై వెంటనే స్పందిస్తూ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టే అక్రమ నిర్మాణ దారుల పై వెంటనే చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని సంబంధిత రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.

## మౌలాలి హెచ్ బి కాలనీ నుండి ఈసిఐఎల్ వెళ్ళే దారిలో ఆదివారం కూడా తప్పని ట్రాఫిక్ తిప్పలు



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి డిసెంబరు 22:** మౌలాలి హబ్ బి కాలని నుండి ఎఎంఆర్ సర్కిల్ వయా ఇసిఐల్ వెళ్ళే రహదారిలో నిత్యం పలు రకాల పనుల నిమిత్తం విద్యార్థులు, ప్రభుత్వ ప్రయివేట్ ఉద్యోగులు చిరు వ్యాపారులు ఈ రోడ్డు గుండా వెళుతుంటారు, ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు రద్దీ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతం ఆదివారాలు కూడా ట్రాఫిక్ తో నిండిపోవడంతో స్థానిక వ్యాపారులకు మరియు ఈ రహదారి గుండా వెళ్లే ప్రయాణికులకు కనీసం 30 నిమిషాల సమయం ఇక్కడే వృథా కావడం జరుగుతుంది. , నిత్యం రద్దీ గా ఉండడం ద్వారా వ్యాపారం సరిగ్గా సాగడం లేదని అక్కడి చిరు వ్యాపారులు వాపోతున్నారు, కావున ట్రాఫిక్ అధికారులు చొరవ తీసుకొని ట్రాఫిక్ ను అదుపు చేయాలని స్థానిక వ్యాపారస్తులు కోరుకుతున్నారు

## పెబ్బేరు వనపర్తి రోడ్డు పనులకు

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

### సైడ్ డ్రైనేజీ మరియు కరెంటు పోల్స్ షిఫ్టింగ్ పనులకు శ్రీకారం



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 22:** కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా ఆదివారం కరెంట్ పోల్ షిఫ్టింగ్ మరియు ఇరువైపులా డ్రెయిన్లు నిర్మాణ పనులకు నూతనంగా నిర్మించబోయే ప్రధాన రహదారి కి ఇరువైపుల దానికి అగు వ్యయం టిఎఫ్ఐడీసీ నిధులతో రూ 2.80 కోట్లతో సైడ్ డ్రైనేజీ,రూ 22 లక్షలతో కరెంటు పోల్స్ షిఫ్టింగ్ పనులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పోలీస్ స్టేషన్ కాంపౌండ్ దగ్గరలో అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. అతి త్వరలోనే రోడ్ నిర్మాణానికి అవసరమగు నిధులు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి పనులకు ప్రధానంగా సంబంధం ఉన్న మిషన్ భగీరథ మరియు పంచాయితీ రాజ్ అధికారులతో వారి పనులు పూర్తి చేసుకోమని మాట్లాడామని వారు తెలిపారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను పక్కా అమలు చేసిందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉంటుందన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చెసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ లు మంద అక్కమ్మ , ఎల్ల స్వామి,అశ్విని, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్,శివ సాయి,యుగంధర్ రెడ్డి, సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,వెంకట రమణ, కావలి చిన్నోడు,గొడుగు పెద్ద ఎల్ల స్వామి,మద్దీ ఎల్ల స్వామి, దాది రాముడు,దారపోగు వెంకటేష్, బెరికీ లక్ష్మణ్, పిట్ట రాముడు తదితరులు పాల్గొన్నారు.

## పోరుమల్ల లో పలు బాధిత

# కుటుంబాలను పరామర్శించిన చల్మెడ లక్ష్మి నర్సింహా రావు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి డిసెంబరు 22:** మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన ఏలేటి ఏలేటి సంజీవ్ అనారోగ్యంతో మృతి చెందగా బిఆర్ఎస్ యువ నాయకుడు నల్ల మధు నాయనమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందగా, రైతు సంఘం నాయకులు బేతి సత్తయ్య గారి మామయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించారు. వారి వెంట మండల అధ్యక్షుడు సత్తి రెడ్డి, రాజ రత్నాకర్ రావు, భూమా రెడ్డి, నారాయణ గౌడ్, అజీమ్, మేడిపల్లి మాజీ ఎంపిటిసి మకిలి దాసు మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేశవేని కృష్ణ,జలంధర్,సాయి యాదవ్ శేఖర్, రాజేందర్, రమేష్ రెడ్డి హైమద్, మహేశ్వర్ రెడ్డి ఆదిరెడ్డి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## గడ్డం వెంకట్ స్వామి ( కాక) 10 వ వర్ధంతి

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



**షణ్ముఖ వెలుగు ఇల్లందకుంట ప్రతినిధి డిసెంబరు 22 :** పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు కాకా పేదలకు కార్మికులకు మెరుగైన జీవన సదుపాయాలను కల్పించడం కోసం విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి10 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు
ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో కార్మికులకు వారి కుటుంబాలకు పెన్షన్ స్కీం అమలు అయ్యేలా చేసిన ఆధ్యుడు కాకా అని ,పేదల కోసం నిగ్గదీసి అడగడంలో నిజం మాట్లాడడంలో కాక వెనుకడు వేసిన రోజు లేదని అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పని చేసిన మహానీయుడని రాజకీయ భీష్ముడు కార్మిక బాంధవుడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్,గుండ్ల వెంకన్న రాజేందర్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి,గోలి కిరణ్ పెద్ది కుమార్ రాజబాబు కొమురయ్య రాజయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి లో కేంద్ర మాజీ మంత్రి వెంకట స్వామి వర్ధంతి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి డిసెంబరు 22:** మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి భవన్ లో ఆదివారం కేంద్ర మాజీ మంత్రి వెంకట స్వామి వర్ధంతి ఈ సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు అనంతరం ఆయన చేసిన సేవలు కొనియాడారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి కౌన్సిలర్ మర్రి సహదేవ్, మాజీ వైస్ చైర్మన్ కో ఆప్షన్ మార్గం గంగాధర్ మాధవరెడ్డి, పూదరి నర్సా గౌడ్ చర్లపల్లి రాజేశ్ గౌడ్, పిప్పర రాజేష్, శ్రీనివాసరావు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులు గా చింతకింది లక్ష్మి పతి





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి డిసెంబరు 22:** జగిత్యాల జిల్లా ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . అధ్యక్షులుగా చింతకింది లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శిగా మార్గం మహేష్, ఉపాధ్యక్షులుగా పుల్లూరి దేవయ్య, ఎండి రహీం, సహాయ కార్యదర్శిగా చిరుమల్ల వజ్ర లింగం, ప్రచార కార్యదర్శిగా కుందారపు ప్రభాకర్, కోశాధికారిగా వెలుమలపల్లి చిరంజీవి, గౌరవ అధ్యక్షులుగా ఎండి అఖిల్, నోముల నరసింహారెడ్డి ఎద్దులాపురం దయాకర్, ముఖ్య సలహాదారులుగా మిన్నేని చంద్ర ప్రకాష్ రావు బండ్ల కిషన్ లను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఇరుముడి తో శబరిమలై కి తరలి వెళ్ళిన రాచర్ల గొల్లపల్లి బొప్పా పూర్ గ్రామాల అయ్యప్ప స్వాములు




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 22:** సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి బొప్పా పూర్ గ్రామాల నుండి అయ్యప్ప మాల దారులు ఇరుముడి తో శబరిమల కు తరలి వెళ్ళారు. కార్తీక మాసంలో అయ్యప్ప మాల ధరించి నలభై ఒక రోజుల పాటు కఠోర నిష్టతో వ్రతమాచరించిన అయ్యప్ప దీక్షా పరులు నలభై ఒకటో రోజున ఇరుముడి కట్టుకొని శబరిమలై కి వెళ్ళారు. దుబ్బ విశ్వనాథం గురుస్వామి చే ఇరుముడి కట్టుకొని శబరిమలైకి రాచర్ల గొల్లపల్లి బొప్పాపూర్ లకు చెందిన అయ్యప్ప స్వాములు ప్రత్యేక వాహనంలో అయ్యప్ప స్వామిని దర్శించుకొని మాల విరమణ చేయుటకు తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో చంద్రం గురుస్వామి రాం రెడ్డి గురుస్వామి ల తోపాటు 20 మంది స్వాములు శబరిమలై యాత్రకు తరలి వెళ్ళారు.

## సూరారం లో కారు ఢీ కొని... గుర్తు తెలియని వ్యక్తి మృతి



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 22:** అర్ధరాత్రి వేగంగా దూసుకు వచ్చిన ఓ కారు ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ దుర్ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి జరిగింది. కుత్బుల్లాపూర్ సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిబాబా నగర్ చౌరస్తాలో రోడ్డు పక్కన ఒక గుర్తు తెలియని వ్యక్తి నిద్రిస్తున్నాడు. సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయసు కలిగి ఉంటాడు. అదే సమయంలో సూరారం సిగ్నల్ నుంచి షాపూర్ నగర్ వైపుకు వేగంగా వెళుతున్న కారు ఎపి 10 బిఫ్ 9392 డ్రైవరు అతి వేగంగా అజాగ్రత్త గా నడిపి పడుకున్న వ్యక్తి కి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో గాయాల పాయల పాలైన వ్యక్తిని కారు కొంత దూరం వరకు ఈడ్చుకొని వెళ్ళి కారు డ్రైవరు కార్ ను ఆపకుండా అక్కడ నుంచి వెళ్ళిపోయాడు. చనిపోయిన వ్యక్తి వివరాలు గురించి ప్రయత్నం చేసిన సూరారం పోలీసులు అతడు ఆచూకీ కొరకు గాలింపు చేపడుతున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపడుతున్న సూరారం పోలీసులు కారు నెంబర్ ఆధారంగా డ్రైవరు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సూరారం పోలీసులు తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా మాజీ వెంకట స్వామి వర్ధంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబర్ 22:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాజీ ఎంపీ జి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అడ్డ గూడూరు ఎంపీడీవో శంకరయ్య ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పలు దొంగతనాలకు పాల్పడిన దారంగుల గంగయ్య అరెస్టు- రిమాండ్ కు తరలింపు

రెండు ఆమ్ప్లిలి ఫైర్లు, 1200 రూపాయలు నగదు రికవరీ

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 22:** ఎల్లారెడ్డి పేట మండలంలో పలు దొంగతనాలు చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి నట్లు ఎల్లారెడ్డి పేట ఎస్ఐ రామా కాంత్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన మిరియాల్కర్ శ్రీనివాస్ ఆగష్టు 21 న ఎడ్ల అంగడి బజార్ లో తన కారులో ఆమ్ప్లిఫైర్ దొంగతనం కు గురైందని ఫిర్యాదు చేశాడని జగిత్యాల జిల్లా కొడిమ్యాల గ్రామానికి చెందిన భక్తుల రాములు ఆగస్టు 20 న గొల్లపల్లి వడ్డెర కాలనీ ఆటో పార్కు చేసి ఉండగా అందులోని ఆమ్ప్లిఫైర్ దొంగలించారని ఫిర్యాదు చేశారని వెంకటాపూర్ గ్రామం మరాఠీ లచ్చవ్వ అక్టోబర్ 19 న తన ఇంట్లో దొంగలు పడి ఒక గ్రాము బంగారం వెండి మొలతాడు ,వెండి బ్రాస్ లైట్లు దొంగతనానికి గురయ్యాయని ఫిర్యాదు చేశారని బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు దర్యాప్తు చేసి గొల్లపల్లి వడ్డెర కాలనీకి చెందిన ధారంగుల గంగయ్య అనే వ్యక్తి దొంగగా గుర్తించినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. గంగయ్య ను అదుపులోకి తీసుకొని విచారించగా మూడు దొంగతనాలు తానే చేశానని ఒప్పుకోవడంతో అతని వద్దనుండి రెండు ఆమ్ప్లిఫైర్ లు, 12 వందల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నామని వెండి బంగారం అమ్ముకున్నట్లు నిందితుడు తెలిపినట్లు దొంగతనాల కు పాల్పడ్డ గంగయ్య ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## క్రాంతి నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మెరుగు శ్రీధర్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబర్ 22:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని క్రాంతి నగర్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా మెరుగు శ్రీధర్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పద్మశాలి కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొని సుముచితంగా ఆలోచించి క్రాంతి నగర్ పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అమృతం నరసింహులు ఉపాధ్యక్షులు గా ఎలగందుల యాకస్వామి చింతకింది మార్కండేయ తదితరులను కమిటీ లోకి తీసుకున్నారు. అనంతరం మెరుగు శ్రీధర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిల్క్ సంఘం చైర్మన్ పద్మశ్రీ చింతకింది మల్లేశం కందకట్ల నరేందర్ ఎలగందుల సురేష్ డాక్టర్ చింతకింది వెంకటయ్య బడుగు జంగిర్ రచ్చ హనుమంతు మెరుగు కృష్ణమూర్తి రచ్చ దత్తు చింతకింది ప్రకాష్ అంబటి వెంకటేష్ మైలబోయిన వెంకటేష్ శ్రీరాములు శ్రీనివాస్ గడిపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పేట మండలం లోని పలు గ్రామాల్లో బిజెపి బూత్ అధ్యక్షుల నియామకం



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 22:** ఎల్లారెడ్డి పేట మండలంలోని ఎల్లారెడ్డి పేట తిమ్మాపూర్ గుండారం ధూమాల అల్మాస్ పూర్, వెంకటాపూర్, అక్క పెల్లి గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులను నియమించామని మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి తెలిపారు. నూతనంగా ఎన్నికయిన బూత్ అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ప్రజల సమస్యలపై పోరాడుతూ ప్రజలు మద్దతును కూడగట్టుకోవడానికి కృషి చేస్తామని బిజెపి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, బుర్కా సంగీత , సీనియర్ నాయకులు రావుల గాల్ రెడ్డి, జిల్లా నాయకులు చందుపట్ల రాజిరెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కిరణ్ నాయక్ సీనియర్ నాయకుడు గాజుల దాసు, మానుక రాజు యాదవ్, బి పేట రమేష్ రవిశంకర్ లు పాల్గొన్నారు.

# గణితంలో డిజిటల్ వనరులు యాప్ లు అనే అంశంపై పరిశోధనా పత్రానికి ఎంపిక




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు డిసెంబరు 22:** డిసెంబర్ 22 న శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధన సంస్థ వేదిక్ మాథ్స్ నుండి క్వాంటం కంప్యూటింగ్ వరకు అనే అంశంపై పరిశోధన పత్రాలను ఆహ్వానించారు. కోరుట్ల పట్టణానికి ప్రధానోపాధ్యాయుడు చౌదారపు రాంప్రసాద్ 6 నుండి 10 తరగతుల గణిత బోధనలో ఉపయోగపడే డిజిటల్ వనరులు మరియు యాప్ లు అనే అంశంపై పరిశోధనా పత్రం రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యింది. తెలంగాణ పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈ వి నరసింహ రెడ్డి, ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ రమేష్, గణిత విభాగం ప్రొఫెసర్లు సురేష్ బాబు, రాంబాబు రంగాచారి లు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

రెండు దశాబ్దాల క్రితం ఉన్నత పాఠశాలలో గణితాన్ని కేవలం బ్లాక్ బోర్డు పై మాత్రమే బోధించేవారు. ప్రభుత్వం సరఫరా చేసిన ఇంటిగ్రేటెడ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఎంపిక చేయబడిన పాఠశాలలో డిజిటల్ బోధన జరుగుతుంది. గణితంలో జియో జీబ్రా, రోబో కంపాస్, డెస్మోస్ లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం గ్రాఫింగ్ సాఫ్ట్ వేర్ ఖాన్ అకాడమీ, కొలాబ్ జియో,ఓ ల్యాబ్స్, టక్స్ మాథ్స్, యూక్లిడియ, విర్చువల్ రియాలిటీ మరియు అగ్మెంటెడ్ రియాలిటీ ఆప్స్ , ఓ ల్యాబ్స్,వోల్ఫ్ రాం ఆల్జీబ్రా, డైనమిక్ జామెట్రీ , జియో బోర్డు, ఫ్రాక్షన్స్ బోర్డ్ మొదలైన యాప్ ల ద్వారా 6 నుండి 10 తరగతి వరకు గణితాన్ని సులభంగా బోధించవచ్చు. డిజిటల్ ఉపకరణాల ద్వారా తక్కువ సమయంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించవచ్చు.విద్యా శాఖ మిగిలిన పాఠశాల లకు కూడ డిజిటల్ ఉపకరణాలు మంజూరు చేసి గణిత ఉపాధ్యాయులు అందరికీ శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తి,అభిరుచి ని పెంపొందించవచ్చు

# పీర్జాదిగూడ విహారిక కాలనీలో సర్వసభ్య సమావేశం.

- ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి
- కాలనీలో సొంత నిధులతో సిసి కెమెరాలు, సైన్ బోర్డులు ఏర్పాటు



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 22:** పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ 25 వ డివిజన్ లోని విహారిక కాలనీ సి సెక్టార్ కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి పాల్గొని కాలనీలో జరిగిన అభివృద్ధి పనుల గూర్చి చర్చించారు. అందులో భాగంగా మిగిలిన రోడ్ పనులను త్వరలో పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీలో సి సి కెమెరాలు, సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేపిస్తానని కాలనీ అసోసియేషన్ కు హామీ ఇవ్వడం జరిగింది. కాలనీ అభివృద్ధి సహకరించిన కార్పొరేటర్ హరి శంకర్ రెడ్డికి కాలనీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,కార్యదర్శి విజయ్ కుమార్,కార్యవర్గ సభ్యులు, అడ్వైజరీ లు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# భారతీయులకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి



- అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- అంబేద్కర్ పుణ్య ఫలమే నేడు నీకు కేంద్ర హోం మంత్రి వచ్చింది
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 22:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 305వ ఆదివారం జ్ఞాన మాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, డాక్టర్ అంబేద్కర్ పుణ్యమా అని కేంద్ర మంత్రిగా పదవి చేపట్టిన విషయాన్ని అమిత్ షా గుర్తు చేసుకోవాలని, అమిత్ షా వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని, తక్షణమే ప్రధాన మంత్రి జోక్యం చేసుకొని అమిత్ షా పై తగిన చర్యలు తీసుకోవాలని అదే విధంగా భారతీయులందరికీ తక్షణమే అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, రాపోలు శ్రీరాములు,బండారి సాయి, ఏసు రాజు, కంచ సతీష్,వై శ్రీనివాస్,సవరపు బయన్న, బందారం త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ ఎర్ర పోచమ్మ బోనాల పండుగ వేడుకలు

- పాల్గొన్న ఘట్ కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్



షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 22: ఘట్ కేసర్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ ఎర్ర పోచమ్మ అమ్మవార్ల బోనాల పండుగ వేడుకలకు ముఖ్య అతిథిగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఘట్ కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ లో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నల్ల పోచమ్మ ఎర్ర పోచమ్మ అమ్మవారి బోనాల పండుగ వేడుకల్లో అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసి ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ ప్రజలు అందరు బాగుండాలని కోరుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కడుపొల్లా మల్లేష్, ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,మాజీ వార్డు సభ్యుడు బర్ల దేవేందర్ ముదిరాజ్, మడిపెడిగే శ్యామ్ రావు, సునీల్,ఆలయ పూజారులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ డివిజన్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు:మొద్దు నిద్రలో అధికారులు

- అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారం
- బడా బాబుల అక్రమ నిర్మాణాల జోలికి వెళ్ళని అధికారులు



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 22:** ముషీరాబాద్ సర్కిల్ పరిధిలోని రాంనగర్ డివిజన్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారి వద్ద నుండి భారీగా ముడుపులు తీసుకుంటూ వారికి సహకరిస్తున్నారంటూ స్థానిక ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు మామూలు పేదవాడు చిన్న ఇల్లు నిర్మించుకుంటే ఎలాంటి నోటీసు ముందస్తు సమాచారం లేకుండా హుటా హుటిన జెసి బి తో వచ్చి నేల మట్టం చేసే అధికారులకు బడా బాబుల బడా అక్రమ నిర్మాణాలు కనిపించవా వాటి జోలికి వెళ్ళరా అంటూ మండిపడుతున్న స్థానికులు. ఇప్పటికైనా అధికారులు బడాబాబులు ఇచ్చే ముడుపులకు ఆశ పడకుండా, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని, అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# కొంపల్లి లోని కనెక్ట్ డయాగ్నస్టిక్స్ నిర్వాకం







**పేషెంట్ రిపోర్టు లు తారుమారు... డయాగ్నస్టిక్ సెంటర్ వద్ద బాధితుడి ఆందోళన**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 22:** కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందని సామెత ను గుర్తు చేశారు కొంపల్లి లోని డయాగ్నొస్టిక్ సెంటర్ సిబ్బంది. పరీక్షల కోసం పేషెంట్ ను డయాగ్నస్టిక్ సెంటర్ కు తీసుకు వెళ్తే రిపోర్టులు తారుమారు చేసి గందరగోళం సృష్టించారని బాధిత పేషంట్ కుటుంబ సభ్యులు డయాగ్నస్టిక్ సెంటర్ ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.నగరానికి చెందిన పద్మ (70) అనే వృద్ధురాలు టెస్టుల కోసం వెళితే ప్రాణాపాయ స్థితికి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఆమె తరుపున బందువులు. ఈ నెల 2 వ తారీఖున అనారోగ్య కారణాలతో పద్మ అనే వృద్ధురాలు ఓ ఆసుపత్రిలో చేరింది. చికిత్స లో భాగంగా బయాప్సీ పరీక్ష నిమిత్తం స్థానికంగా ఉన్న కొంపల్లి బ్రాంచ్ కనెక్ట్ డయాగ్నొస్టిక్ లో టెస్టులు నిర్వహించారు బందువులు సిబ్బంది నిర్లక్ష్యం కారణం గా నిర్వాహకులు ఒక పేషెంట్ రిపోర్టులను మరో పేషెంట్ కు ఇచ్చారు.ఇచ్చిన రిపోర్టులు చూసి కంగుతిన్నారు బందువులు తాము చాతి క్యాన్సర్ కు సంబందించిన(బయాప్సీ)పరీక్షలు చేయించగా మరో పేషెంట్ పద్మ(47) అనే ఒకే పేరు తో నున్న మరో మహిళకు సంబంధించిన రిపోర్టులు ఇచ్చారని ఆరోపించారు. ఈ విషయం పై తప్పుడు రిపోర్టులు ఇచ్చారని డయాగ్నొస్టిక్ సెంటర్ కి తెలుపగా,నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నారని, చికిత్స పొందుతున్న వృద్ధురాలు కు క్యాన్సర్ ప్రమాదకర స్థితిలో ఉండగా కనీసం అవగాహన లేకుండా ప్రవర్తిస్తున్నారని పేషంట్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వృద్ధురాలు కుటుంబ సభ్యులు మండిపడ్డారు. డయాగ్నొస్టిక్ సెంటర్ పై డిఎంహెచ్వో వెంటనే చర్యలు తీసుకోవాలి కనెక్ట్ డయాగ్నొస్టిక్ సెంటర్ లో ఇలాంటి తప్పుడు రిపోర్ట్ లు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, బాధిత కుటుంబ సభ్యులు మీడియాతో ఆవేదన వెల్లడించారు. కనెక్ట్ డయాగ్నొస్టిక్ సెంటర్ పై పెట్ బషీరాబాద్ పోలీసులకు 19వ తారీకు ఫిర్యాదు చేశామని తెలిపారు. కనీస ప్రమాణాలు పాటించకుండా,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కనెక్ట్ డయాగ్నొస్టిక్ సెంటర్ పై జిల్లా వైద్య శాఖ అధికారులు దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

# మార్మోగిన అయ్యప్ప నామం

శబరిమలలో అయ్యప్ప మండల పూజ కోసం 'తంకా అంకి' (బంగారు ఆభరణాలు) తీసుకెళ్లే ఉత్సవ ఊరేగింపు ఆదివారం పతనంతిట్టలోని అరన్ములలోని పార్థసారథి ఆలయం నుంచి బయలుదేరింది. ఈ నెల 25వ తేదీ(బుధవారం) వరకు ఈ తంకా అంకి ఊరేగింపు కొనసాగుతుంది. అదే రోజు సాయంత్రం అయ్యప్ప స్వామికి బంగారు ఆభరణాలు అలంకరించి, ఆ తర్వాత దీపారాధన చేస్తారు. దీంతో తంకా అంకి కార్యక్రమం ముగుస్తుంది.

**మార్మోగిన అయ్యప్ప నామం**

పార్థసారథి ఆలయంలో ఆదివారం ఉదయం 5 నుంచి 7 గంటల మధ్య తంకా అంకిని దర్శించుకోవడానికి భక్తులకు అవకాశం కల్పించారు. అనంతరం 7 గంటల సమయంలో తంకా అంకి ఊరేగింపు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు, ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) అధికారులు పాల్గొన్నారు. 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ మంత్రాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ కూడా పాల్గొన్నారు.

**'బుధవారం నాటికి అయ్యప్ప సన్నిధానానికి చేరిక'**

"ఆదివారం ఉదయం పార్థసారథి ఆలయం నుంచి తంకా అంకి ఊరేగింపు ప్రారంభమైంది. మార్గంలో 74 ఆలయాల దగ్గర ఈ ఊరేగింపు ఆగుతుంది. డిసెంబర్ 25 నాటికి శబరిమల అయ్యప్ప సన్నిధానానికి చేరుకుంటుంది. ఈ ఉత్సవ ఊరేగింపు పంబాకు చేరుకోగానే దేవస్వమ్ మంత్రి వీఎన్ వాసవన్ స్వాగతం పలుకుతారు." అని టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ తెలిపారు.

**ట్రావెన్ కోర్ దేవస్థానం ఇచ్చిన ఆభరణాలు**



శబరిమలలో నిర్వహించే మండల పూజ కోసం ఉపయోగించే 'తంకా అంకి' ఊరేగింపు అయ్యప్ప భక్తులకు చాలా ముఖ్యమైనది. శబరిమల పుణ్యక్షేత్రంలో కొలువైన అయ్యప్ప విగ్రహానికి అలంకరించే పవిత్ర బంగారు ఆభరణాలే తంకా అంకి. 1970వ దశకంలో 453 సవర్ల బరువున్న బంగారు ఆభరణాలను ట్రావెన్ కోర్ సంస్థానం అయ్యప్పకు సమర్పించింది.

**ఉరేగింపుగా అయ్యప్ప ఆలయానికి**

అయ్యప్పకు సమర్పించే బంగారు ఆభరణాలను అరన్ముల పార్థసారథి ఆలయంలో భద్రపరుస్తారు. మండలం, మకరవిళక్కు సమయంలో శబరిమల అయ్యప్ప సన్నిధానానికి ఊరేగింపుగా తీసుకెళ్తారు. డిసెంబరు 22న ప్రారంభమైన తంకా అంకి ఉత్సవ ఊరేగింపు డిసెంబరు 25తో ముగుస్తుంది. అదే రోజు సాయంత్రం హారతికి ముందు అయ్యప్పకు బంగారు అభరణాలను అలంకరిస్తారు. ఆ తర్వాత డిసెంబరు 26 మండల పూజ జరుగుతుంది.

# పంట పండించిన ప్రైవసీ ఆప్షన్

**హైదరాబాద్ :** ధరణి ఆలోచనలోనే పెద్ద దందా ఉందన్నది రాజకీయ వర్గాల్లోని చాలా మందికి ఉన్న అనుమానం. ఈ విషయాన్ని పోర్టల్ వినియోగంలోకి వచ్చాక? అప్పుడు ప్రతిపక్ష పార్టీలో ఉన్న రేవంత్ రెడ్డి గుర్తించారు. కళ్ల ముందే కోట్ల భూముల రికార్డులు మారిపోతున్నాయని ఆరోపించారు. అర్ధరాత్రి వేళ మారిపోయిన నిషేధిత భూముల జాబితాలోని భూముల వివరాల్ని ప్రజల ముందుంచి.. ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వాటన్నింటిపై మౌనమే సమాధానంగా ఉంటూ వచ్చిన కేసీఆర్ సర్కార్.. భూమి రికార్డుల్లో అనేక చీకటి మార్పులకు తెరలేపింది. రాత్రికి రాత్రే అనుయాయులకు కోట్లు కురిపించే భూముల్ని ధారాదత్తం చేసేసింది. హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ రంగానికి ఆయువు పట్టుగా ఉన్న ప్రాంతం.. గచ్చిబౌలికి కూతవేటు దూరంలోనే ఉంటుంది.. వట్టినాగులపల్లి. రంగారెడ్డి జిల్లాలోని ఈ ప్రాంతం.. జీవో 111 పరిధిలోని 84 గ్రామాల్లో ఒకటి. ఇక్కడ వ్యవసాయేతర కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం లేకపోవడంతో 1 లక్షా 32 వేల ఎకరాల భూములు.. ఎలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు వీలు లేకుండా పోయాయి. సిటీకి చాలా దగ్గరగా ఉండడం, మరో పెద్ద సిటీ పట్టేంత ప్రాంతమైన ఇక్కడ భూముల విలువ లక్షల కోట్లు. అదిగో.. ఆ భూములే ఆనాటి ప్రభుత్వ పెద్దల టార్గెట్ అంటుంటారు. రేవంత్ రెడ్డి సైతం అనేక సార్లు ఈ విషయాల్ని ప్రస్తావించారు. ఈ విషయాన్ని మరింత వివరంగా తెలుసుకోవాలి అంటే? 2009లో సత్యం రామలింగరాజు కుంభకోణం బయటపడింది. దాంతో.. వట్టినాగుల పల్లిలోని సత్యం రామలింగరాజుకు చెందిన వంద ఎకరాల భూములను ఈడీ,




సీబీఐ అటాచ్ చేశాయి. వాటిపై కన్నేసిన నేతలు.. ధరణి పేరుతో సరికొత్త కుట్రకు దారితీశారు. వివాదాల్లోని సత్యం భూముల్ని లీగల్‌గా మార్చుకుని.. వేల కోట్ల విలువైన భూములను దక్కించుకోడానికి ధరణి పేరుతో స్కెచ్ వేశారనేది ప్రతిపక్షాల ఆరోపణ. అందుకే, ధరణి పోర్టల్‌ను రామలింగరాజు రిలేటివ్ శ్రీధర్‌రాజు కంపెనీకి అప్పగించారని ఆరోపిస్తుంటారు.2018లో ధరణి పోర్టల్ సాఫ్ట్‌వేర్ అండ్ డెవలప్‌మెంట్ బాధ్యతను ఎఒడఈూ కంపెనీకి ఇచ్చారు. ఈ ఎఒడఈూ సంస్థ 2018 జూన్‌లోనే బ్యాంకులకు లక్ష కోట్లు ఎగ్గొట్టింది. అలాంటి సంస్థ ధరణి వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఎందుకు అప్పగించారనేది అసలు ప్రశ్న. అంతే కాదండోయ్? ఈ ఎఒడఈూ సంస్థ.. సత్యం కుంభకోణం బయటపడిన తరువాత రామలింగరాజు తనయుడు తేజ రాజుకు చెందిన మేటాస్ ఇన్‌ఫ్రాను టేకోవర్ చేసింది. ఆ తర్వాత ఎఒడఈూ కంపెనీ టెర్రాసిస్‌గా మారిపోయింది. టెర్రాసిస్‌గా మారిన ఈ కంపెనీని ఖిబీజీనిబివశ్రీజీ కంపెనీ కొనేసింది. ఈ ఖిబీజీనిబివశ్రీజీ ఓనర్ మరెవరో కాదు. సత్యం రామలింగరాజు బంధువు గాధి శ్రీధర్ రాజు. ఓవరాల్‌గా చూస్తే ధరణి పోర్టల్ సత్యం రామలింగరాజు బంధువైన శ్రీధర్ రాజు చేతిలోకి వెళ్లిపోయింది. అయితే.. ఈ కంపెనీ హెడ్ క్వార్టర్ అడ్రస్ మాత్రం అమెరికా. అందుకే.. ధరణి పోర్టల్ ని అమెరికన్ కంపెనీకి ఇచ్చామని బీఆర్ఎస్ నేతలు చెప్పేది. కానీ.. వాస్తవంలో మాత్రం ఇదీ ఆ సంస్థ వెనుకున్న చరిత్ర.అంతే కాదు.. ఈ సంస్థలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య కేవలం 250 నుంచి 500 మంది మాత్రమే. ఇంత తక్కువ మంది ఉన్న సంస్థకు రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల భూములు, రైతుల బ్యాంకు, వ్యక్తిగత వివరాలు ఉండే ధరణి బాధ్యతలు ఎలా ఇచ్చారనేది ప్రశ్న. పైగా సత్యం తనయుడు, ఒకప్పటి మేటాస్ ఇన్‌ఫ్రా ఛైర్మన్ తేజ రాజుతో మంత్రి కేటీఆర్ ఫారెన్ ట్రిప్పులు వేయడం వెనక ఏదో జరుగుతోందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఎప్పటి నుంచో ఆరోపిస్తూనే ఉన్నారు. ఔమి, ఎఅూ, ఇన్ఫోసిస్ ఉన్నప్పటికీ.. అప్పట్లో ఒక డీఫాల్ట్ కంపెనీకే సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బాధ్యతలు ఎందుకు ఇచ్చారన్నది అప్పటి ప్రతిపక్ష నాయకుల ప్రధాన అనుమానం. దాని వెనుకున్న సీక్రెట్ స్కెచ్.. ఇంకొక పెద్ద అనుమానం.సత్యం రామలింగరాజు వట్టినాగులపల్లిలోని

## ఈసీ కొత్త రూల్స్!




ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం (ఈసీ) మార్పులు చేసింది. ఇక నుంచి పోలింగ్‌కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను, వెబ్‌కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. ఎన్నికల్లో పారదర్శకతకు ఇది విఘాతమని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు–1961లోని రూల్ 93(2)(ఏ)ను శుక్రవారం కేంద్ర న్యాయశాఖ సవరించింది. ఈ సవరణకు ఓ కోర్టు కేసు కారణమని ఈసీతోపాటు న్యాయశాఖ వేర్వేరుగా వివరణ ఇచ్చాయి. కొత్త సవరణతో ఎలక్ట్రానిక్ రికార్డులు మినహా ఇతర పత్రాలు, డాక్యుమెంట్లు తనిఖీకి అందుబాటులో ఉంటాయి. పోలింగ్ బూత్‌లలోని సీసీ టీవీ కెమెరాల తనిఖీవల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతోందని, అందుకే నిషేధం విధించామని ఈసీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఫుటేజ్‌ను వినియోగించుకుని కృత్రిమ మేధ ద్వారా నకిలీ వీడియోలను తయారు చేస్తున్నారని తెలిపాయి. రూల్ 93కి సవరణ తర్వాతా అభ్యర్థులకు ఎలక్ట్రానిక్ రికార్డులు అందుబాటులో ఉంటాయని, కానీ ఇతరులు తనిఖీ చేయడానికి అనుమతి ఉండదని వివరించాయి. హరియాణా ఎన్నికలకు సంబంధించిన అన్ని రికార్డులను మహమ్మద్ ప్రాచా అనే వ్యక్తికి షేర్ చేయాలని ఇటీవల పంజాబ్ అండ్ హరియాణా హైకోర్టు ఆదేశించింది. రూల్ 93 (2)లో పత్రాలు, డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ రికార్డులనే విభజన లేనందున అన్ని రికార్డులను ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే దీనిని ఈసీ వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిబంధనలకు సవరణ చేసింది.

**ఈసీ ఎందుకు భయపడుతోంది? కాంగ్రెస్**

అయితే ఎన్నికల నిబంధనను మార్చడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పారదర్శకతకు ఈసీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించింది. ఈ సవరణను న్యాయపరంగా సవాలు చేస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ శనివారం స్పష్టం చేశారు. కోర్టు తీర్పును పాటించాల్సిన ఈసీ, అందుకు విరుద్ధంగా నిబంధనలకు సవరణ చేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.

## కుటుంబంతో కలిసి సజీవ దహనానికి రైతు యత్నం..

**రూ.9.91 లక్షల జరిమానా విధించిన పోలీసులు**



**జైపూర్:** భూమికి పరిహారం కోసం కుటుంబంతో కలిసి సజీవ దహనానికి ఒక రైతు ప్రయత్నించాడు. రోడ్డుపై చితి పేర్చి నిరసన తెలిపాడు. దీంతో పోలీసులు భారీగా తరలివచ్చి అడ్డుకున్నారు. అయితే తాజాగా ఆ రైతుకు పోలీసులు షాక్ ఇచ్చారు. రూ.9.91 లక్షల జరిమానా విధించారు. రైతు కుటుంబం సజీవ దహనాన్ని అడ్డుకునేందుకు అయిన ఖర్చుల మొత్తాన్ని వారంలో చెల్లించాలంటూ నోటీస్ పంపారు. రాజస్థాన్‌లోని ఝుంఝును జిల్లాలో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 10న రైతు విద్యాధర్ యాదవ్ తన కుటుంబంతో కలిసి నిరసన తెలిపాడు. సిమెంట్ కంపెనీకి ఇచ్చిన భూమికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశాడు. పరిహారం అందని పక్షంలో తన కుటుంబంతో కలిసి సజీవ దహనానికి అనుమతించాలని కోరాడు. రోడ్డుపై కట్టెలతో చితిని ఏర్పాటు చేసి నిరసన తెలిపాడు. దీంతో దిగి వచ్చిన ఆ సిమెంట్ కంపెనీ ఆ రైతుకు రూ.3 కోట్లు నష్టపరిహారం చెల్లించేందుకు అంగీకరించింది. కాగా, పోలీసులు తాజాగా రైతు విద్యాధర్ యాదవ్‌కు షాక్ ఇచ్చారు. కుటుంబంతో కలిసి సజీవ దహనానికి పాల్పడతానని బెదిరించినందుకు రూ.9.91 లక్షల జరిమానా విధించారు. ఎస్పీ శరద్ చౌదరి ఆ రైతుకు ఈ మేరకు నోటీసు జారీ చేశారు. రైతు కుటుంబం స్వీయ దహనానికి పాల్పడకుండా నిరోధించడానికి పోలీస్ శాఖకు భారీగా ఖర్చు అయ్యిందని అందులో పేర్కొన్నారు. మరోవైపు అధికార వాహనాల వినియోగంతో పాటు ఏఎస్పీ, ఇద్దరు డీఎస్పీలతోపాటు 99 మంది పోలీసు సిబ్బందిని మోహరించినట్లు ఆ నోట్‌లో పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ఖజానాపై అదనపు ఆర్థిక భారం పడిందని వివరించారు. డిసెంబర్ 24లోగా ఎస్పీ కార్యాలయంలోని ఖాతాల శాఖలో రూ.9,91,577 జమ చేయాలని ఆ రైతుకు పంపిన నోటీస్‌లో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అందులో హెచ్చరించారు.

## కువైట్ ప్రధానిని భారతదేశానికి ఆహ్వానించిన ప్రధాని మోదీ



ప్రధాని నరేంద్రమోదీ కువైట్ ప్రధాని షేక్ అహ్మద్ అల్ అబ్దుల్లా అల్ అహ్మద్ అల్ సబాను భారత దేశానికి ఆహ్వానించారు. కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ షేక్ అహ్మద్ అల్ అబ్దుల్లాతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశంపై ఆ సమావేశంలో చర్చించారు. రాజకీయ, వాణిజ్య, ఇంధన, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఎడ్యుకేషన్, టెక్నాలజీ, సాంస్కృతిక భాగస్వామ్యాలపై వీరిమధ్య చర్చ జరిగింది. రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సమావేశంలో ఇరు దేశాల అధినేతలు నిర్ణయించారు. వివిధ రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్ఠం చేసుకునేందుకు కువైట్ బృందం ఒకసారి భారత్‌లో పర్యటించాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆహ్వానించారు. భారత విదేశాంగ శాఖ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించింది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com